

నియామక పత్రం అందుకుంటున్న ఆటోడ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు

రవాణా రంగ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

బర్కత్‌పుర, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): రవాణా రంగ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆటోడ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ గ్రేటర్ అధ్యక్షుడు దయానంద్ డిమాండ్ చేశారు. సోమవారం నారాయణగూడలోని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యాలయంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.నర్సింహారెడ్డి, గోదా మల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో యూనియన్ గ్రేటర్ కమిటీ ఎన్నిక జరిగింది. గ్రేటర్ అధ్యక్షుడిగా దయానంద్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహ్మద్ ఖలీద్, ఉపాధ్యక్షుడిగా నాగమల్లు, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా నాగరాజు, జాయింట్ సెక్రటరీగా షేక్‌జహంగీర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గోపాల రమేష్ ఎన్నికయ్యారు. వారికి నియామక పత్రాలను అందజేశారు. అనంతరం దయానంద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆటోచార్జీలు పెంచకుండా ఆటోడ్రైవర్లను మోసం చేసిందని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం ఆటోడ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు.



మాట్లాడుతున్న దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్

అంకితభావంతో పనిచేస్తే సమాజంలో గుర్తింపు

బర్కత్‌పుర, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తేనే ఉద్యోగులకు సమాజంలో గుర్తింపు ఉంటుందని దేవాదాయ శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్ పేర్కొన్నారు. సోమవారం కాచిగూడ తుల్జాభవన్‌లో దేవాదాయ శాఖ అసిస్టెంట్‌కమిషనర్‌గా కొమరవెల్లి శ్రీమల్లికార్జునస్వామి దేవస్థానం ఈవోగా ఉద్యోగ విరమణ చేసిన ఎ.బాలాజీకి సన్మాన, అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ బాలాజీ విధి నిర్వహణలో ప్రజలకు మంచిసేవలు అందించారన్నారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు. బాలాజీ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తుల్జాభవన్ ఈవో అంజనారెడ్డి, జ్యోతి, కృష్ణవేణి, రామకృష్ణారావు, కృష్ణప్రసాద్, నరేందర్, కృష్ణమాచారి, నిఖిల్‌సక్సెనా, బాబు, శంకర్, ఓంప్రకాష్, శ్రీనివాస్‌శర్మ, పల్లవి, రవీంద్రచారి, బద్రినాథ్‌చారి, పార్వతి, రంగారెడ్డి, శ్యామ్, వెంకటరమణ, భాస్కర్ పాల్గొన్నారు.



వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శిలుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న పీవీ.నిరంజన్‌రెడ్డి, ఎస్.మనోహర్‌రెడ్డి

ఎస్‌పీడబ్ల్యూసీహెచ్‌సీ నూతన కమిటీ

రాంనగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): నగరంలోని సుందరయ్య పార్కుకు చెందిన వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్(ఎస్‌పీడబ్ల్యూసీహెచ్‌సీ) నూతన కమిటీ ప్రమాణస్వీకారం సోమవారం జరిగింది. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శిగా వీపీ.నిరంజన్‌రెడ్డి, ఎస్.మనోహర్‌రెడ్డి, కోశాధికారిగా ఎం.దశరథ్, ఉపాధ్యక్షుడిగా వి.కల్యాణ్ నాయక్ ప్రమాణ స్వీకారం చేశారు. క్లబ్ ఎంజీఎఫ్ సిల్వర్ డోనర్ కె.లింగప్రకాష్ నూతన కమిటీని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ముఖ్య సలహాదారు వెంకటకృష్ణారావు, వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కె.రామానందం, నాగభూషణం, చక్రపాణి, మురళీకృష్ణ, కందూరి కృష్ణ, కె.సంపత్‌రెడ్డి, పి.రాజేంద్రప్రసాద్‌గౌడ్, క్లబ్ మాజీ అధ్యక్షుడు ఆర్.వివేక్, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'గురువాయూర్' ట్రస్ట్‌పై చర్యలు తీసుకోవాలి

నల్లకుంట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): బాగ్‌అంబర్‌పేట గురువాయూర్ శ్రీకృష్ణ మందిరం ట్రస్ట్ జీహెచ్‌ఎంసీ స్థలాన్ని ఆక్రమించి పార్కింగ్ స్థలంగా మార్చిన తీరుపై అయ్యప్ప స్వాములు జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. సోమవారం ఉదయం ఈ దేవాలయాన్ని సందర్శించిన జీహెచ్‌ఎంసీ అంబర్‌పేట సర్కిల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలతకు పలువురు అయ్యప్ప స్వాములు విన్నవించారు. దేవాలయం ప్రాంగణంలో తీవ్రమైన పారిశుధ్య సమస్యలను ట్రస్ట్ విస్మరిస్తున్నదని వారు ఆరోపించారు. ఈ పార్కింగ్ స్థలాన్ని జీహెచ్‌ఎంసీ స్వాధీనం చేసుకోవాలని వారు కోరారు. ఏఎంహెచ్‌వో హేమలత మాట్లాడుతూ ఈ అంశంపై దేవాలయ కమిటీకి నోటీసులు పంపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



డిగ్రీ విద్యార్థుల ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి

రాంనగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ కళాశాలలో చేరిన విద్యార్థులు లక్ష్యంతో చదివి టార్గెట్‌కు చేరుకోవాలని, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కళాశాల సెక్రటరీ, ఎమ్మెల్యే జి.వినోద్, కరస్పాండెంట్ డాక్టర్ జి.సరోజ వివేక్, డైరెక్టర్ ప్రొఫెసర్ విష్ణుప్రియ పేర్కొన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలోని కళాశాల ఆవరణలో డిగ్రీ విద్యార్థుల ఫ్రెషర్స్ డేను నిర్వహించారు. ఈ వేడుకలకు వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. పేద, బడుగు బలహీన వర్గాలకు విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కాక(జి.వెంకటస్వామి) డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విద్యా సంస్థను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల హామీలను అమలు చేయాలి

రాంనగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ డిమాండ్ చేశారు. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ హామీలఅమలు కోసం ఈనెల 20న కలెక్టరేట్ కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సంఘం ప్రధానకార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు వెంకటనర్సయ్య, జయరాములు, అచ్చాలు, వెంకటమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక సంగీత త్రిమూర్తుల్లో త్యాగరాజస్వామి ఒకరు

నల్లకుంట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): కర్ణాటక సంగీత త్రిమూర్తుల్లో త్యాగరాజస్వామి ఒకరని ప్రముఖసంగీత విద్వాంసులు, శ్రీసరస్వతి సంగీత విద్యాలయం ప్రిన్సిపాల్ పోపూరి శ్రీనివాస్‌శర్మ అన్నారు. సోమవారం నల్లకుంట శివం రోడ్ సిండికేట్ బ్యాంకు చౌరస్తా సమీపంలోని శ్రీసరస్వతి సంగీత విద్యాలయంలో వాగ్గేయకారుడు శ్రీత్యాగరాజస్వామి ఆరాధనను నిర్వహించారు. ఈ సందర్భంగా త్యాగరాజ స్వామి చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మల్లాది శాంతమూర్తి, తేజస్విని, యశస్విని పాల్గొన్నారు.

దేశాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న మోదీ



డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, కార్పొరేటర్ రవిచారి తదితరులు

చిక్కడపల్లి, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దేశాన్ని మనందరం గర్వించేవిధంగా ప్రగతిపథంలో నడిపిస్తున్నారని ఎంపీ డా.కె.లక్ష్మణ్ అన్నారు. గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ సోమవారం డివిజన్‌లోని అశోక్‌నగర్‌లోని లక్ష్మణ్ నివాసంలో ఆయనను డివిజన్ బీజేపీ శ్రేణులతో పాటు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒకే దేశం ఒకే ఎన్నికల కోసం నియమించిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యులుగా డా.లక్ష్మణ్ ఎన్నికైన సందర్భంగా ఆయనను కార్పొరేటర్ పావని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, డివిజన్‌అధ్యక్షుడు రత్నసాయిచంద్, సీనియర్‌నేతలు శ్రీకాంత్, దామోదర్, డి.సాయిరెడ్డి, పి.నర్సింగ్‌రావు, వీఎస్టీరాజు, ఎం.ఉమేష్, సత్తిరెడ్డి, ఆకుల సురేందర్, పాల శ్రీనివాస్, సురేష్, ప్రకాష్‌యాదవ్, శివకుమార్, శ్రీనివాస్, దోనేటి సత్యం, లక్ష్మణ్‌యాదవ్, విజయలక్ష్మి, సంయుక్తరాణి, ముఖ్యనేతలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

రాంనగర్: కేశవస్మృతి సంవర్ధన సమితి ఆధ్వర్యంలో యువతీ యువకులకు ఇస్తున్న ఉచిత డ్రైవింగ్ శిక్షణా కార్యక్రమాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ సూచించారు. బాగ్‌లింగంపల్లిలో కేశవ స్మృతి సంవర్ధన సమితి, ఎలైట్ డ్రైవింగ్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత డ్రైవింగ్ స్కూల్ కార్యక్రమాన్ని డాక్టర్ కె.లక్ష్మణ్, కార్పొరేటర్ కె.రవిచారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా ఇప్పటికీ 15 బృందాలకు శిక్షణ ఇచ్చారన్నారు. ఇప్పటి వరకు డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసిన వారికి డా.కె.లక్ష్మణ్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఎలైట్ డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు ఉపేందర్, కేశవ స్మృతి సంవర్ధన సమితి అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కోశాధికారి రామచంద్ర, ప్రతినిధులు ఉపేంద్రారెడ్డి, శ్రీనివాస్, బీజేపీ నాయకులు గోపాల్‌రెడ్డి, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట యూపీహెచ్‌సీలో డయాలసిస్

ఫలించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కృషి



ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌కు డయాలసిస్ పరికరం గురించి వివరిస్తున్న వైద్యులు

అంబర్‌పేట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట ఎంసీహెచ్ కాలనీలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ కేంద్రాన్ని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. దీంతో అంబర్‌పేట నియోజకవర్గంతోపాటు పరిసర ప్రాంతాల్లోని మూత్ర పిండాల వ్యాధితో బాధపడుతున్న వారికి డయాలసిస్ కోసం ఇతర ఆస్పత్రులకు వెళ్లాల్సిన అవసరం తప్పింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబర్‌పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కోటి రూపాయల వ్యయంతో కిడ్నీ రోగులకు అందుబాటులో ఉండే విధంగా 5 బెడ్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైద్యులు నాలుగు షిఫ్టులుగా పనిచేసే విధంగా సూచించినట్లు తెలిపారు. అంబర్‌పేట నియోజకవర్గంలో ఎంతో కాలంగా మూత్రపిండాలతో బాధపడేవారు కింగ్ కోటి, ఉస్మానియా, గాంధీ ఆస్పత్రులకు వెళ్లేవారు. అంబర్‌పేటలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడం వల్ల వారికి బాధ తప్పిందన్నారు. అంబర్‌పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలు అధికంగా ఉండే నియోజకవర్గంలో ఖర్చుతో కూడిన వైద్యాన్ని ఉచితంగా అందించడానికి యూపీహెచ్‌సీ పనిచేస్తుందన్నారు. ఆస్పత్రిని మరింతగా విస్తరించడానికి కృషి చేస్తున్నామన్నారు. అంబర్‌పేటలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటులో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ చేసిన కృషి అభినందనీయమని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దాక్షాయని, ప్రతిభ, నాగశ్రీ, చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా వృద్ధురాలు మృతి

● బంధువుల ఫిర్యాదు మేరకు అంత్యక్రియలను అడ్డుకున్న పోలీసులు

బర్కత్పుర, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): 103 ఏళ్ల వయసు గల వృద్ధురాలు మృతిచెందగా బంధువుల ఫిర్యాదుతో పోలీసులు అంత్యక్రియలను అడ్డుకొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గోల్నాక కార్ఖానా వీధిలో నివాసముంటున్న బాలమ్మ(103)కు ముగ్గురు కుమారులు ఉన్నారు. వారిలో పెద్దకుమారుడు, రెండో కుమారుడు చనిపోగా.. చిన్నకుమారుడు యాదయ్య వద్ద బాలమ్మ ఉంటుంది. సోమవారం బాలమ్మ మృతి చెందగా.. యాదయ్య తల్లికి అంత్యక్రియలు నిర్వహించటానికి అన్నిఏర్పాట్లు చేశాడు. అయితే బాలమ్మ పెద్దకుమాడి కుమారులు మాల వేసుకుని శబరిమల వెళ్లగా ఆయన కుమార్తెలు స్థానికంగా ఉంటున్నారు. వీరి కుటుంబాల మధ్య ఆస్తి తగాదాలు ఉన్నాయి. బాలమ్మను కడసారి చూపునకు అవకాశం ఇవ్వాలని బంధువులు, కుటుంబ సభ్యులు కోరినా యాదయ్య పట్టించుకోలేదు. బాలమ్మ అంత్యక్రియలను నిర్వహించడానికి మృతదేహాన్ని శ్మశానవాటికకు తీసుకెళ్లాడు. దీంతో బాలమ్మ పెద్ద కుమారుడి రెండో కోడలు, కుమార్తెలు కాచిగూడ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు శ్మశానవాటికకు వెళ్లి అంత్యక్రియలను అడ్డుకున్నారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నాలుగేళ్ల బాలికపై.. బాలుడి లైంగికదాడి

హైదరాబాద్‌సిటీ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): నాలుగేళ్ల బాలికపై 14 ఏళ్ల బాలుడు లైంగికదాడికి పాల్పడిన ఘటన సిటీ కమిషనరేట్ పరిధిలోని ఈస్టు జోన్‌లో వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 14 ఏళ్లబాలుడు పక్క ఇంట్లోనే ఉంటున్న నాలుగేళ్ల బాలిక ఒంటరిగా ఉన్న సమయంలో లైంగికదాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోక్సో కేసు నమోదు చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకొని సోమవారం జువైనల్ హోంకు తరలించారు.

రైలు ప్రయాణికురాలి బ్యాగు చోరీ

బర్కత్‌పుర, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): రైలు ప్రయాణికురాలి బ్యాగును దొంగ చోరీ చేశాడు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాలప్రకారం. అనకాపల్లికి చెందిన అంకమ్మ మన్మాడ్ - కాచిగూడ అజంతా ఎక్స్‌ప్రెస్ రైలులో కుటుంబ సభ్యులతో కలిసి వస్తుంది. ముత్నేడ్ రైల్వే స్టేషన్ సమీపంలో బోగీలోకి వచ్చిన దొంగ ఆమె హ్యాండ్ బ్యాగును లాక్కొని పారిపోయాడు. ఆ బ్యాగులో 33 గ్రాముల గోల్డ్ చైన్, ఒక సెల్‌ఫోన్, 5 వేల నగదు ఉన్నాయి.. సోమవారం కాచిగూడ రైల్వే పీఎస్‌లో అంకమ్మ ఫిర్యాదు చేసింది. కేసును నమోదు చేసుకుని విచారణ నిమిత్తం నాందేడ్ రైల్వే పీఎస్‌కు బదిలీచేసి

'బస్తీ దవాఖానా సపోర్టింగ్ స్టాఫ్‌కు వేతనాలు విడుదల చేయాలి'

బర్కత్‌పుర, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): బస్తీ దవాఖానాలో పనిచేస్తున్న సపోర్టింగ్ స్టాఫ్‌కు వేతనాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ జన సమితి కార్మిక విభాగం కన్వీనర్ ఆకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కొంతమంది స్టాఫ్‌కు 4 నెలలు, మరికొంత మందికి 7 నెలలుగా వేతనాలు విడుదల కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ మేరకు వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో పనిచేస్తున్న సపోర్టింగ్ స్టాఫ్‌కు బ్లడ్ శాంపిల్స్ రవాణా అలవెన్స్‌లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా వెంటనే విడుదల చేయాలన్నారు. సపోర్టింగ్ స్టాఫ్‌ను ఏజెన్సీలకు అప్పజెప్పడం సరికాదని, ఈ నిర్ణయాన్ని వెంటనే నిలిపివేయాలన్నారు. పెరిగిన వేతన బకాయిలను సపోర్టింగ్ స్టాఫ్‌కు చెల్లించాలన్నారు. వయసు సడలింపు, వెయిటేజీ మార్కులు కూడా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖానా కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు సుమన్, అనిత, అంజాద్ అలీఖాన్, ఉప్పలయ్య, ఆర్.నర్సింహ, నర్సింహారెడ్డి, హారిక, మంజుల, పద్మ, లావణ్య, పావని, శాంతమ్మ, స్వప్న, అశ్విని, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించాలి



కేక్‌కట్ చేస్తున్న అజయ్‌కుమార్, దినేష్‌కుమార్,రాజు, రాజశేఖర్ తదితరులు

చిక్కడపల్లి, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత అని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర జోనల్ జనరల్ మేనేజర్ అజయ్‌కుమార్ అన్నారు. బ్రెయిలీ జయంతిని సోమవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ కార్యాలయంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆలిండియా ప్రధానకార్యదర్శి పి.రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసిన అజయ్‌కుమార్ మాట్లాడుతూ దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించడంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎప్పుడూ ముందుంటుందన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎప్పుడూ దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించడంలో ముందు వరుసలో ఉంటుందన్నారు. దృష్టిలోపం గల ఉద్యోగులను, కష్టమర్లను దృష్టిలో ఉంచుకుని భారతదేశ బ్యాంకింగ్‌రంగంలోనే మొట్టమొదటిసారిగా బ్రెయిలీ లిపిలో ముద్రించిన స్పర్శ డెబిట్‌కార్డును రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యూబీఐ హ్యూమన్ రిసోర్స్ డిపార్ట్‌మెంట్ చీఫ్ మేనేజర్ దినేష్‌కుమార్, ఏజీఎం శ్రీనివాస్, రాజశ్రీ, రవికుమార్, ఆర్ స్వామినాయక్, హరిలాల్‌రంగప్ప, శివదేవ్, సింహాచలం పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

కవాడిగూడ కార్పొరేటర్ జి.రచనశ్రీ



సిల్వర్ మెడల్ సాధించిన వీరమల్ల మేఘనను అభినందిస్తున్న కార్పొరేటర్ జి.రచనశ్రీ, బీజేపీ నేతలు

కవాడిగూడ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి దేశానికి పేరుప్రతిష్టలు తీసుకురావాలని కవాడిగూడ కార్పొరేటర్ జి.రచనశ్రీ సూచించారు. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఆలిండియా కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో కవాడిగూడ దోమలగూడకు చెందిన వీరమల్ల మేఘన సిల్వర్ మెడల్ సాధించింది. దీంతో సోమవారం దోమలగూడలోని గుడాలబస్తీలో ఆమె నివాసానికెళ్లి కవాడిగూడ కార్పొరేటర్ జి.రచనశ్రీ, బీజేపీ నేతలు చిన్నారి మేఘనను శాలువా మెమొంటో అందజేసి ఘనంగా సత్కరించారు. ఆమె తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా వారికి సరైన సౌకర్యాలు కల్పించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు జి.వెంకటేష్, పరిమళ్‌కుమార్, ఫిలింసెన్సార్ బోర్డు సభ్యుడు గంటా శ్రీనివాస్, కవాడిగూడ డివిజన్ బీజేపీ అధ్యక్ష కార్యదర్శులు ఎంసీ.మహేందర్‌బాబు, ఎ.ప్రభాకర్ గంగపుత్ర, యువమోర్చా డివిజన్ అధ్యక్షుడు సలంద్రి దిలీప్‌యాదవ్, ఓబీసీ మోర్చా ప్రధానకార్యదర్శి బొల్ల రమేష్‌తోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● కవాడిగూడ డివిజన్‌లోని బండమైసమ్మనగర్ చౌరస్తాలో భారీవాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్న భారీ రావి చెట్టును మునిసిపల్ సిబ్బంది సోమవారం తొలగించారు. ఈ పనులను బీజేపీ నేతలు జి.వెంకటేష్, వెంకటస్వామి, గంటశ్రీను. రావుల నర్సింహులు పర్యవేక్షించారు.



మాధవపెద్ది సురేష్‌కు పురస్కారం ప్రదానం చేస్తున్న అతిథులు

స్వర రచనా ప్రతిభాశాలి మాధవపెద్ది సురేష్

చిక్కడపల్లి, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): నరుడా ఓ నరుడా ఏమి కోరిక పాటకు అద్భుత సంగీతం అందించిన మాధవపెద్ది సురేష్ స్వర రచనా ప్రతిభాశాలి అని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డా.కేవీ.రమణాచారి అన్నారు. చంద్రతేజాలయ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి త్యాగరాయగానసభలో ప్రముఖ సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేష్‌కు ఘంటసాల పురస్కారప్రదానసభ జరిగింది. ముఖ్య అతిథిగా రమణాచారి పాల్గొని కిన్నెర రఘురామ్, విశ్రాంత న్యాయమూర్తి మధుసూదన్, ఆరాధన అధ్యక్షులు లోకం కృష్ణయ్యతో కలిసి మాధవపెద్ది సురేష్‌ను సత్కరించి, నాద సార్వభౌమ బిరుదును ప్రదానం చేశారు. దూరదర్శన్ విశ్రాంతసంచాలకుడు పాలకుర్తి మధుసూదనరావు అధ్యక్షత వహించారు. ప్రముఖకవి జాషువా మనుమడు సుశీల్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంక్రాంతిలక్ష్మి పురస్కారాలను గాయనీమణులు విజయలక్ష్మి, శ్రీదేవి, రాధరాఆణి, అచ్యుతనాట్యగురువు నిర్మలప్రభాకర్‌కు అతిథులు బహూకరించారు.

కామారెడ్డి డిక్లరేషన్‌ను ప్రభుత్వం అమలు చేయాలి

ముషీరాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల హామీల్లో భాగంగా కామారెడ్డిలో జరిగిన బహిరంగ సభలో ప్రకటించిన విధంగా స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుచేయాలని ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పూసరాజు డిమాండ్ చేశారు. సోమవారం ముషీరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పూసరాజు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం రూ.20వేల కోట్ల బడ్జెట్ బీసీలకు కేటాయిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయకుంటే ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుంచి ఉద్యమం చేపడుతుందన్నారు. మంగళవారం అన్ని తహసీల్దార్ కార్యాలయాలలో ఓబీసీ మోర్చా నేతలు వినతిపత్రాలు అందజేస్తారన్నారు. ఈ సమావేశంలో బీజేపీఓబీసీ మోర్చా ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ ఉమేష్, ఓబీసీ మోర్చా మహంకాళి జిల్లా అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సదానంద్ ముదిరాజ్, జమాల్‌పురి నందు, సురేష్‌ముదిరాజ్, రాష్ట్రకార్యవర్గ సభ్యుడు శ్రీకాంత్, నగరకార్యదర్శి మెట్టు వాసు, నాయకులు శంకర్, నవీన్ కుమార్, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గోపాల్, జయసింహ తదితరులు

పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించాలి

ముషీరాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు విద్యా సంస్థలు పేద విద్యార్థులను గుర్తించి ఉచితంగా విద్యాబోధన అందించాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. సోమవారం ముషీరాబాద్ డివిజన్ భరత్‌నగర్‌లోని రేడియంట్ హైస్కూల్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ... 61 సంవత్సరాలుగా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ వారి ఉజ్వల భవిష్యత్‌కు రేడియంట్ హైస్కూల్ బాటలు వేస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనాయకుడు ముఠా జయసింహా, రేడియంట్ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు సయ్యద్ అహ్మద్ భక్తియార్, డివిజన్ సీనియర్ నాయకులు ఎండీ ఖదీర్, జావిద్‌ఖాన్, శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి, రాజు, టెంట్‌హౌస్ శ్రీనివాస్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు రాకేష్, శ్రీనివాస్‌రెడ్డి, శ్యామ్‌యాదవ్ పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు 12 ఏళ్లుగా నిత్యాన్నదానం

ముషీరాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): 12 ఏళ్లుగా అయ్యప్పస్వాములకు 41 రోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని వీరమణికంఠ సేవా సమితి అధ్యక్షుడు కోడురు రాజు తెలిపారు. సోమవారం ముషీరాబాద్‌లోని పోల్‌బాల్ ఆంజనేయస్వామి ఆలయంలో అయ్యప్ప మహాపడి పూజ నిర్వహించారు. అనంతరం వీరమణికంఠం సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములకు అన్నదానం(బిక్ష) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీరమణికంఠ సేవా సమితి నాయకులు దేవరాజు, రాజ్‌కుమార్, నందికంటి గోపాల్‌రావు, జేఎస్ పటేల్ పాల్గొన్నారు.



కొండా విఠల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు రాంబాబు యాదవ్ తదితరులు

కొండా విఠల్‌రెడ్డి సేవలు మరువలేనివి

ముషీరాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): కొండా విఠల్‌రెడ్డి కార్మికుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేశారని, ఆయన సేవలు మరువలేనివని రాంబాబు యాదవ్ కొనియాడారు. సోమవారం దివంగత నేత ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కొండా విఠల్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విఠల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యూనియన్ ప్రధానకార్యదర్శి ఎల్లమయ్య, ఏఐటీయూసీ నాయకులు జంగయ్య, మధు, ఆనంద్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ డీఈవో చిరంజీవిని సన్మానించిన డీఈఓ రోహిణి తదితరులు

మెరుగైన సేవలందిస్తేనే సమాజంలో గుర్తింపు

ముషీరాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): బాధ్యతతో మెరుగైన సేవలు అందించినప్పుడే సమాజంలో చిరకాలం గుర్తిండిపోతారని డీఈఓ రోహిణి అన్నారు. సోమవారం ముషీరాబాద్ విద్యామండలి డిప్యూటీ డీఈవో చిరంజీవి ఉద్యోగవిరమణ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి రోహిణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిరంజీవి దంపతులను సన్మానించి మాట్లాడారు..విద్యార్థులకు మెరుగైనసేవలు అందించడంతోపాటు ఉపాధ్యాయులకు అండగా ఉంటూ విద్యలో విప్లవాత్మక మార్పులను తీసుకువస్తూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషిచేశారని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, డిప్యూటీ ఐవోఎస్ స్వరూపారాణి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు చిరంజీవి దంపతులను సన్మానించారు.

రాంనగర్ డివిజన్‌లో రోడ్లను నిర్మించాలి

రాంనగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): రాంనగర్ డివిజన్‌లో నూతన రోడ్లను నిర్మించాలని సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రఘుకిరణ్‌కు కార్పొరేటర్ కె.రవిచారి సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కె.రవిచారి మాట్లాడుతూ డివిజన్‌లోని ఉదయ్‌నగర్, పవిత్రనగర్, భరణి ఆయిల్ డిపో, ఆజామాబాద్‌లోని రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. ఈ మార్గంలో కొత్త రోడ్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరామన్నారు. ఇతరఫుట్‌పాత్‌ల ఆధునికీకరణ చేయాలని, ప్యాచ్‌వర్క్ పనులు చేయాలని కోరామన్నారు. తమ డిమాండ్ల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు.

కనీస వేతనాల సలహా మండలి చైర్మన్‌కు సన్మానం



కనీసవేతనాల సలహామండలి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బి.జానక్‌ప్రసాద్‌ను సోమవారం సన్మానిస్తున్న పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్‌కుమార్, కోశాధికారి బింగినవీన్, నాయకులు కృష్ణమూర్తి (ముషీరాబాద్, ఆంధ్రజ్యోతి)